సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం, 12, అక్టోబర్, 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల (సోమశిల): సోమశిల జలాశయంలో బుధవారం సాయంత్రానికి 30.190 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి వరద ప్రవాహం 1,676 క్యూసెక్కులుగా ఉంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.59,310
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1గ్రా)	రూ.5,344
3శాతం జీఎస్టీతో	రూ.5,504
నవర (8గ్రా)	రూ.44,032

వాతావరణం

గరిష్టం/కనిష్టం
36.8 /27.4

బుధవారం గాలిలో తేమ 61 శాతం ఉంది. గురువారం ఎండతీవ్రత, ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉండే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం

- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరుతున్నారని, వీరికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరుకు చెందిన టీడీపీ నేత కందుకూరు సురేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వంద మంది ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అందరూ కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఏ పథకాన్ని అమలు చేసినా దానికి వంకలు చూపుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు యత్నిస్తున్నాయని ధ్వజమెత్తారు. డీసీఎబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, డీఎల్డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ కవరగిరి శ్రీలత, వైస్ ఎంపీపీ శివుని నరసింహారెడ్డి, మండల కన్వీనర్ నలబోలు సుబ్బారెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, చిరంజీవి, సర్పంచ్‌లు విజయలక్ష్మి, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్ ఆనం

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న రామ్‌కుమార్‌రెడ్డి

నెల్లూరు (దర్గామిట్ట): తనది సుదీర్ఘ రాజకీయ చరిత్ర అని చెప్పుకొనే ఆనం రామనారాయణరెడ్డి వెంకటగిరి పట్టణంలోని ఎనిమిదెకరాల ప్రభుత్వ స్థలంలో అవినీతికి పాల్పడ్డారని ఏపీ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. నగరంలోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను జనవరిలో సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టానని, అప్పటి నుంచి రామనారాయణరెడ్డి అవినీతి బయటపడుతోందని చెప్పారు. ఆల్తూరుపాడు ప్రాజెక్ట్‌లో కాంట్రాక్ట్ చేసిన వ్యక్తి.. ఆనం ఆజెండాతో జగనన్న కాలనీలో లేఅవుట్ వేసుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ప్లాట్ల అభివృద్ధికి లెవలింగ్ చేసి ప్రభుత్వ ధనాన్ని స్వాహా చేశారని ధ్వజమెత్తారు. ఆనం అవినీతిని గమనించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆయన్ను పక్కనబెట్టి తనను సమన్వయకర్త చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో ఆనం అవినీతిని ప్రజల ముందుంచుతామన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన నియోజకవర్గాన్ని పూర్తిగా వదిలేశారని ధ్వజమెత్తారు.

పోర్టు పనులు.. పరుగులు

సువిశాలమైన తీరప్రాంతం మన రాష్ట్రానికి ఉన్న వరం. అందులోనూ ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో 167 కిలోమీటర్ల మేరకు సముద్ర తీరం ఉంది. సువిశాలమైన తీర ప్రాంత అభివృద్ధి నౌకాశ్రయాలతోనే సాధ్యమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. గత ఏడాది జూలై 20న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోర్టు పనులకు భూమి పూజ చేశారు. ఈ డిసెంబర్ నాటికి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

రామాయపట్నంలో చకచకా నిర్మాణాలు

- సగానికి పైగా డ్రెడ్జింగ్ పనులు పూర్తి
- ఈ ఏడాది చివరికి వాణిజ్య కార్యకలాపాలు
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చురుగ్గా నిర్మాణాలు
- బ్రేక్ వాటర్ ఫీడర్ల పనులు పూర్తి
- అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మేళవింపు



బెర్త్ నిర్మాణానికి సముద్రంలో భారీ యంత్రాలతో జరుగుతున్న పనులు

సాక్షి, నెల్లూరు డెస్క్: గుడ్లూరు మండలంలోని మొండివారిపాళెం వద్ద నిర్మిస్తున్న రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పోర్టు పనులు ప్రారంభించిన ఏడాదికే బ్రేక్ వాటర్ ఫీడర్లు, డ్రెడ్జింగ్ పనులు పూర్తవ్వగా, మొదటి బెర్త్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టు నుంచి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించాలనే లక్ష్యంతో పనులను వేగవంతంగా చేపడుతున్నారు. పోర్టు నిర్మాణంలో అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగిస్తున్నారు. మౌలిక వసతుల కల్పన పనులు కూడా అదే వేగంతో జరుగుతున్నాయి.

తొలి దశ పనుల్లో వేగం

తీర ప్రాంత అభివృద్ధిలో భాగంగా రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. రూ.3,736 కోట్లతో 850.79 ఎకరాల విస్తీర్ణంలో ఏడాదికి 34.04 మిలియన్ టన్నుల కార్గో సామర్థ్యంతో పోర్టు తొలి దశ పనులకు టెండర్లు పిలవగా, రూ.2,634 కోట్లతో పనులు పూర్తిచేసేందుకు నవయుగ – అరబిందో భాగస్వామ్య కంపెనీ ముందుకు వచ్చి కాంట్రాక్టు దక్కించుకుంది. ఏడాదిలోనే అంచనాలకు మించి పోర్టు పనులు పూర్తయ్యాయి. మొదటి దశలో నాలుగు బెర్తులను నిర్మించాల్సి ఉంది. ఇందులో భాగంగా అలల తాకిడి, వేగాన్ని తగ్గించేందుకు చేపట్టిన రెండు బ్రేక్‌వాటర్ ఫీడర్ల నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయి. నార్త్ బ్రేక్ వాటర్ ఫీడర్ 1.73 కిలోమీటర్ల మేర పూర్తికాగా.. సౌత్ బ్రేక్ వాటర్ ఫీడర్ పూర్తికావచ్చింది. చీమకుర్తి నుంచి గ్రానైట్ రాళ్లను తీసుకొచ్చి సముద్రం అడుగున 20 మీటర్ల లోతు నుంచి వేసుకుంటూ వచ్చారు. ప్రస్తుతం నీటి ఉపరితలం నుంచి మూడు మీటర్ల ఎత్తు వరకు.. 100 మీటర్ల వెడల్పుతో ఫీడర్ల నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఫీడర్ల నిర్మాణ పనులు ఇంతటితో పూర్తి కాలేదని, ఫీడర్లను 8 మీటర్ల ఎత్తు వరకు నిర్మించాల్సి ఉంటుందని పోర్టు అధికారులు తెలిపారు. వచ్చే 100 నుంచి 150 ఏళ్లలో సంభవించే తుపాన్లు, సునామీలను దృష్టిలో ఉంచుకొని వీటిని నిర్మిస్తున్నారు. నెదర్లాండ్స్‌కు చెందిన డెల్టా మెరైన్ కన్సల్టేషన్ కంపెనీ తయారు చేసిన ఎక్స్ బ్లాక్, ఎక్స్ బ్లాక్ ప్లస్ రాక్‌లను బ్రేక్ వాటర్ ఫీడర్లకు అమర్చనున్నారు.



బ్రేక్ వాటర్ ఫీడర్ల నిర్మాణం

16 మీటర్ల లోతు వరకు డ్రెడ్జింగ్

పొరుగు దేశాల నుంచి లేదా వివిధ ప్రాంతాల నుంచి భారీ నౌకలొచ్చి ఆగేందుకు సముద్రం లోతు కీలకం. ప్రస్తుతం ఉన్న సహజ లోతును ఇంకా పెంచుతున్నారు. ఇప్పటి వరకు 16 మీటర్ల లోతు వరకు డ్రెడ్జింగ్ చేశారు. 14 కిలోమీటర్ల పొడవున 200 మీటర్ల వెడల్పుతో అప్రోచ్ చానల్ (నౌకలొచ్చి.. వెళ్లే మార్గం) డ్రెడ్జింగ్‌ను 6 కిలోమీటర్ల మేర పూర్తి చేశారు. రెండు ఫీడర్ల మధ్య ఉండే పోర్టు ప్రాంతంలో ఈ ప్రక్రియ దాదాపు పూర్తి కావడంతో షిప్‌లను నిలిపేందుకు మార్గం సుగమమైంది. ప్రస్తుత లోతు ప్రకారం లక్ష టన్నుల సామర్థ్యం గల నౌకను ఇక్కడ నిలపొచ్చు. దీనికి అనుగుణంగా మొదటి బెర్త్‌ను నిర్మిస్తున్నారు.

గ్రానైట్ ఎగుమతి లక్ష్యంగా..

నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్న తరుణంలో పోర్టు వాణిజ్య కార్యకలాపాలు డిసెంబర్ చివరికి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మొదటి దశలో బల్క్ బెర్త్ నిర్మాణ పనులు పూర్తి చేసి మొదటగా చీమకుర్తి గ్రానైట్‌ను ఎగుమతి చేయాలని భావిస్తున్నారు. బల్క్ బెర్తు నుంచి బొగ్గు, ఇనుము దిగుమతులూ జరగనున్నాయి. దీని కోసం సముద్రంలో పిల్లర్లు వేసి భారీ గడ్డర్లను ఏర్పాటు చేస్తున్నారు.

పోర్టుకు రైల్వే లైన్

తెట్టు రైల్వేస్టేషన్ నుంచి పోర్టుకు రైల్వే లైన్ వేసే విషయమై అటవీ భూముల క్లియరెన్స్ కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఇవి వచ్చిన వెంటనే పనులను ప్రారంభించనున్నారు. ఇక పోర్టు ఏరియాలో భవనాలు, ప్రహరీ, తాగునీటి సౌకర్యం పనులు వేగంగా జరుగుతున్నాయి. పోర్టును అనుసంధానిస్తూ రోడ్డు మార్గాలను కూడా నిర్మించనున్నారు. చెన్నై – కోల్‌కతా జాతీయ రహదారికి అనుసంధానంగా చేవూరు నుంచి పోర్టు వరకు ఆరు కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి పనులు జరుగుతున్నాయి.

11 బెర్తుల నిర్మాణం

రామాయపట్నంలో ప్రస్తుతం 11 బెర్తుల నిర్మాణానికి అవకాశం ఉందని, విస్తరణలో మరో తొమ్మిది బెర్తుల నిర్మాణం ఉంటుందని పోర్టు అధికారులు చెప్తున్నారు. రెండో దశలో సముద్ర లోతును 19 మీటర్లకు పెంచడం ద్వారా రెండు నుంచి మూడు లక్షల టన్నుల సామర్థ్యం గల నౌకలొచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఒకేసారి 19 షిప్‌లు నిలిచే ప్రణాళికతో పోర్టును భవిష్యత్తులో విస్తరించనున్నారని తెలిపారు. 2025 ఏప్రిల్ నాటికి మొదటి దశ పనులు పూర్తయి పోర్టు పూర్తిగా అందుబాటులోకి రానుంది.

పోర్టు ఏరియా విస్తీర్ణం:	850.79 ఎకరాలు
ఏడాదికి సామర్థ్యం:	34.04 మిలియన్ టన్నులు
ప్రాజెక్టుకు భూమిపూజ:	20 జూలై 2022
తొలి వాణిజ్య కార్యకలాపాలు:	2023 చివరికి (అంచనా)

వైఎస్ జగన్ వల్లే పోర్టు సాధ్యమైంది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టుదలతోనే రామాయపట్నం పోర్టు నిర్మాణం సాధ్యమైంది. గతంలో పోర్టు కోసం ఎన్నో ఉద్యమాలలో నేను కూడా పాల్గొన్నాను. కానీ నిర్మాణం వచ్చే సరికి ఆశగానే మిగిలేది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక శంకుస్థాపన చేసి బెర్తు ప్రారంభించడానికి సిద్ధమయ్యారు. వారం క్రితం పోర్టు పనులను పరిశీలించాం. జగన్ పట్టుదల వల్లే పోర్టు నిర్మాణం సాధ్యమవుతోంది.

సంకూరి మాచెర్లరావు, విశ్వం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, ఉలవపాడు

వేగంగా పనులు జరుగుతున్నాయి



రామాయపట్నం పోర్టు అనేది నేను ఉద్యోగం చేసే సమయం నుండి చెపుతూ ఉన్నారు. దాదాపు 25 ఏళ్ల నుంచి పోర్టు గురించి నాయకుల మాటలు తప్ప ఏమీ జరగలేదు. ఇది ఇలానే జరిగిపోతుంది అనుకున్నాను. కానీ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత శంకుస్థాపన చేసి వేగంగా నిర్మాణ పనులు చేయిస్తున్నారు. రిటైరు అయిన తరువాత అయినా ఈ ప్రాంతంలో పోర్టును చూస్తున్నాను చాలా సంతోషం. దీనికి కారణం ముఖ్యమంత్రి జగనే.

వీ రాఘవరెడ్డి, రిటైర్డు ఉద్యోగి, ఉలవపాడు

వైఎస్సార్‌సీపీకే మళ్లీ అధికారం

- ఎంపీ వేణుంబాక విజయసాయిరెడ్డి
- స్వగ్రామం తాళ్లపూడిలో పర్యటన
- అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష



తాళ్లపూడి గ్రామంలో పర్యటిస్తున్న వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి. చిత్రంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి తదితరులు

ముత్తుకూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డి ఆకాంక్షించారు. ముత్తుకూరు మండలంలో స్వగ్రామమైన తాళ్లపూడిలో ఎంపీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం ఆయన రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తితో కలసి పరిశీలించారు. గ్రామంలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులపై ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు అవసరమైన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల శ్రేయస్సు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయానికి తగ్గట్టు ఎంపీల సహకారంతో తాళ్లపూడిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. తాళ్లపూడిలో ఇప్పటికే రూ.5 కోట్ల మేరకు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరో రూ.15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాల్సివుందన్నారు. గ్రామానికి ఒక పీహెచ్‌సీ మంజూరైందన్నారు. సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక కన్వెన్షన్ హాలు, నీటి దొరువులు, సాగునీటి కాలువల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్, సైడు డ్రైన్లు, శ్మశానాల అభివృద్ధి, బసరాలదిబ్బ మీదుగా పల్లెపాడుదిబ్బ వరకు రోడ్డు తదితర పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పుట్టి, పెరిగిన గ్రామాన్ని ఎంపీల సహకారంతో అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు.

పుట్టి, పెరిగిన ఊరిలో అభివృద్ధి: వేమిరెడ్డి

పుట్టి, పెరిగిన తాళ్లపూడిపై ఎంతో అభిమానంతో ఎంపీ విజయసాయిరెడ్డి అభివృద్ధి పనులు చేస్తుండడం చాలా సంతోషంగా ఉందని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గ్రామస్తులు కోరిన పనులన్నీ చేస్తున్నారని అభినందించారు. తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో తాను భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు.

తాళ్లపూడి అభివృద్ధి బాట: ఎంపీ గురుమూర్తి

కోట్లు వ్యయం చేసి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి స్వగ్రామమైన తాళ్లపూడి గ్రామానికి అన్ని రకాల అభివృద్ధి పనులు చేస్తున్నారని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత రూప్‌కుమార్‌యాదవ్, కొండ్రెడ్డి రంగారెడ్డి, మండల అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు వేణుంబాక ప్రసాద్‌రెడ్డి, వేణుంబాక శేషారెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండు రోజులపాటు సమీక్షా సమావేశాలు



ఎంపీ విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



ఎంపీకి పూలబొకేతో స్వాగతం పలుకుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ దంపతులు

నెల్లూరు(సెంట్రల్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డికి నెల్లూరులో ప్రజాప్రతినిధులు బుధవారం ఘన స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు జరిగే పార్టీ సమీక్షా సమావేశాలకు వీపీఆర్ కన్వెన్షన్ సెంటరుకు విచ్చేసిన ఆయనను పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పలువురు నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

కసుమూరులో భక్తుల సందడి



దర్గాను దర్శించుకుంటున్న భక్తులు

వెంకటాచలం: కసుమూరు మస్తాన్‌వలీ దర్గా 246వ గంధ మహోత్సవాలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం రాత్రి 12గంటల నుంచి ప్రారంభమయ్యే గంధ మహోత్సవాలను చూసేందుకు భక్తులు వేల సంఖ్యలో కసుమూరుకు చేరుకున్నారు. కసుమూరుకు చేరుకున్న భక్తులు తొలుత దర్గాను సందర్శించి, గంధ మహోత్సవం ప్రారంభమయ్యే చందన్‌మహల్ వద్ద సేదతీరారు. గంధ మహోత్సవాల ఏర్పాట్లుకు వక్ఫ్‌బోర్డు రూ.14 లక్షలు కేటాయించింది. ఈ నిధులతో దర్గా ప్రాంగణంతో పాటుగా పలు చోట్ల విద్యుద్దీపాలు, దర్గాకు పెయింటింగ్, పారిశుధ్య సమస్య లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. తాగునీరు సరఫరా కేంద్రాలను ఏర్పాట్లు చేశారు. గంధ మహోత్సవంలో గంధాన్ని గుర్రంపై గ్రామోత్సవం నిర్వహించి, గురువారం తెల్లవారుజామున దర్గా వద్దకు చేరుస్తారు.

స్వగృహం సాకారమయ్యే వేళ..

- జిల్లాలో 13,085 గృహ ప్రవేశాలు నేడు
- ప్రారంభించనున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి
- జగనన్న కాలనీల్లో శరవేగంగా పనులు



వెంకటాచలంలోని జగనన్న కాలనీలో పక్కా గృహాలు

నెల్లూరు (దర్గామిట్ట): పేదోడి సొంతింటి కల సాకారమయ్యేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరో కీలక ఘట్టాన్ని ఆవిష్కరించనుంది. జగనన్న కాలనీ లబ్ధిదారులను శాశ్వత గృహ యజమానులుగా మార్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. సొంతిల్లు అందించడంతో పాటు గృహ ప్రవేశాలు చేపట్టి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపనుంది. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అధికారులు గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేశారు. ఇళ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జిల్లా వ్యాప్తంగా గురువారం 13,085 గృహాలలో ప్రవేశాలు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 86,122 ఇళ్లు మంజూరైన విషయం తెలిసిందే. వాటిలో ప్రస్తుతం నిర్మాణం పూర్తయిన 13,085 ఇళ్లను గృహ ప్రవేశాలను సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం సామర్లకోటలో జరగనుండగా జిల్లా కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా వెంకటాచలంలో నిర్వహించనున్నారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యం

జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను లేఅవుట్లలో అందుబాటులో ఉంచుతున్నారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా అక్కడే బోర్లు తవ్వుతున్నారు. అవసరాలకు తాగునీటిని సమకూరుస్తున్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి అయితే ఆ కాలనీల్లో నివసించేందుకు వీలుగా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నారు. ఫలితంగా కందుకూరు అర్బన్, ఉలవపాడు, బోగోలు, దగదర్తి, కావలి అర్బన్, నెల్లూరు, ముత్తుకూరు, వెంకటాచలం, టీపీగూడూరు, మనుబోలు తదితర ప్రాంతాల్లో గృహ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. మరోవైపు జగనన్న కాలనీల్లో విద్యుత్ సౌకర్యం పనులు కూడా ఊపందుకున్నాయి.

జిల్లాలో గృహ ప్రవేశాల వివరాలు

నియోజకవర్గం	పూర్తయిన ఇళ్లు
ఆత్మకూరు	541
కందుకూరు	1580
కావలి	1790
కోవూరు	2328
నెల్లూరు సిటీ	1607
నెల్లూరు గ్రామీణం	1888
సర్వేపల్లి	3275
ఉదయగిరి	76
మొత్తం	13,085

గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు సిద్ధం: కలెక్టర్



జగనన్న కాలనీ వద్ద విద్యార్థితో మాట్లాడుతున్న కలెక్టర్

వెంకటాచలం: నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు పథకం కింద మంజూరైన వాటిలో జిల్లాలో 13 వేలకు పైగా ఇళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. వెంకటాచలంలోని జగనన్న కాలనీలో నిర్మించిన ఇళ్లను, మౌలిక సదుపాయాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటాచలం జగనన్న కాలనీలో మొత్తం 203 ఇళ్లు మంజూరు చేయగా, వాటిలో 82 ఇళ్లను విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు మొదలైన అన్ని వసతులతో పూర్తి చేయించామని, వీటిని గురువారం ఉదయం ప్రారంభిస్తామని తెలిపారు.

విద్యార్థికి కలెక్టర్ క్లాస్

వెంకటాచలంలోని జగనన్న కాలనీ వద్ద తిరుగుతున్న విద్యార్థికి కలెక్టర్ హరినారాయణన్ క్లాస్ తీసుకున్నారు. ఓ విద్యార్థి స్కూల్‌కు వెళ్లకుండా ఉండటాన్ని గుర్తించి అతనితో మాట్లాడారు. స్కూల్‌కు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించి, ప్రతీ రోజు స్కూల్‌కు వెళ్లి బాగా చదువుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట జేసీ కూర్మనాథ్, హౌసింగ్ పీడీ నాగరాజు, ఇన్‌చార్జి తహసీల్దార్ మధు, ఏఈ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మందల వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని వసతులతో ఇళ్లు



పేదింటి కల సాకారం అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. సర్వాంగ సుందరంగా అన్ని వసతులతో జిల్లాలో 13,085 ఇళ్లు పూర్తి చేశాం. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇళ్లు కట్టుకుంటే సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నాం. లేఅవుట్లలో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

–నాగరాజు, హౌసింగ్ పీడీ


మృతుడి వివరాలు లభ్యం

మనుబోలు: కొండూరుసత్రం వద్ద రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని సూళ్లూరుపేటకు చెందిన పృథ్వీ ఉదయ్‌సింగ్‌గా గుర్తించారు. పోలీసుల వివరాల మేరకు.. నెల్లూరులోని మధురానగర్‌లో ఉంటున్న ఉదయ్‌సింగ్ కారును అద్దెకు నడుపుకొని జీవనం సాగించేవారు. ఏడాది క్రితం పద్మావతి సెంటర్‌కు చెందిన కావేరితో వివాహమై.. సూళ్లూరుపేటలో ఉంటున్నారు. పది రోజుల క్రితమే వీరికి ఆడ బిడ్డ జన్మించింది. కారు బాడుగతో వచ్చే మొత్తం కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో అప్పులు చేశారు. వారి ఒత్తిడిని తట్టుకోలేక రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కారు నంబర్ ఆధారంగా వివరాలను కనుగొన్నామని రైల్వే ఎస్సై హరిచందన తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించారు.

దైవ దర్శనానికి వెళ్తూ అనంతలోకాలకు..

- ఆగి ఉన్న కంకర మిక్సర్‌ను ఢీకొన్న పార్శిల్ లారీ
- రోడ్డు పక్కన సేదదీరుతున్న ఇద్దరు భక్తుల మృతి
- మృతులు గోదావరి జిల్లాల వాసులు

బిట్రగుంట: మితిమీరిన వేగంతో వస్తున్న పార్శిల్ లారీ ఆగి ఉన్న లారీని ఢీకొని పక్కనే విశ్రాంతి తీసుకుంటున్న భక్తులపైకి దూసుకెళ్లిన ఘటన బోగోలు మండలం కడనూతల వద్ద బుధవారం చోటు చేసుకుంది. ప్రమాదంలో ఇద్దరు భక్తులు మృతి చెందారు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. ఏలూరు జిల్లా నిడమర్రుకు చెందిన సుబ్బరాజు (65), తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం వేములూరుకు చెందిన రామానాయుడు (65) గోవిందమాల ధరించి కాలినడకన తిరుమలకు ఈ నెల ఆరున బయల్దేరారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో కడనూతలకు చేరుకున్నారు. రోడ్డు పక్కనే చెట్ల నీడన ఉన్న కంకర మిక్సర్ లారీ పక్కన విశ్రాంతి తీసుకోసాగారు. ఈ సమయంలో చెన్నై నుంచి ఒంగోలుకు మితిమీరిన వేగంతో వెళ్తున్న పార్శిల్ లారీ అదుపుతప్పి తొలుత కంకర మిక్సర్ లారీని ఢీకొని, పక్కనే విశ్రాంతి తీసుకుంటున్న ఇద్దరు భక్తులపైకి దూసుకెళ్లింది. అప్పటికీ వేగం అదుపులోకి రాకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న ఐరన్ మెష్‌ను ఢీకొని నిలిచిపోయింది. ప్రమాదంలో సుబ్బరాజు, రామానాయుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న బిట్రగుంట పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుల కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా మితిమీరిన వేగంతో పాటు లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.


రోడ్డుపై మృతదేహాలు

నిమ్మధరలు (కిలో)
పెద్దవి : రూ.55
సన్నవి : రూ.25
పండ్లు : రూ.5

గందరగోళం మధ్య గంధ మహోత్సవం


సీఐ సమక్షంలో మాట్లాడుతున్న వక్ఫ్ బోర్డు ఈఓ హుస్సేన్, మాజీ ముతవలీ హఫీజ్ పాషా

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండల కేంద్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాలో జరుగుతున్న గంధ మహోత్సవం గందరగోళానికి తావిచ్చింది. అహ్మద్ ఫయాజ్ వర్గం, మాజీ ముతవలీ హఫీజ్ పాషా కుటుంబాలు దర్గా తమ కుటుంబానిదంటే తమదంటూ కోర్టులను ఆశ్రయించారు. అయితే గంధ మహోత్సవాన్ని నిర్వహించేందుకు అహ్మద్ ఫయాజ్‌కు అవకాశమివ్వాలంటూ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో గంధ మహోత్సవ నిర్వహణ తమకే దక్కాలంటూ మాజీ ముతవలీ హఫీజ్ పాషా జిల్లా కోర్టు నుంచి తెచ్చుకున్న ఇంజెక్షన్ ఆర్డర్‌ను వక్ఫ్‌బోర్డు ఈఓ హుస్సేన్‌కు అందజేశారు. దీంతో గంధాన్ని ఎవరెత్తాలనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో భక్తులు సైతం అయోమయానికి గురయ్యారు. గంధాన్ని ఎవరికి వారుగా పంచే కార్యక్రమాన్ని ప్రారంభించడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియక భక్తులు ఇబ్బంది పడ్డారు.

కిక్కిరిసిన దర్గా

గంధ మహోత్సవానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో దర్గా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వక్ఫ్ బోర్డు అధికారులు ఏర్పాట్లు చేశారు.

అదుపుతప్పిన స్కూల్ బస్సు

- త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆత్మకూరు: రోడ్డుపై ఉన్న మహిళను తప్పించే క్రమంలో స్కూల్ వ్యాన్ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన ఆత్మకూరు - సోమశిల మార్గంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాల వ్యాన్ సోమశిల మార్గంలోని గ్రామాల్లో విద్యార్థులను ఎక్కించుకొని బయల్దేరింది. ఈ క్రమంలో నువ్వూరుపాడు - అశ్వనీపురం మధ్య అంబేద్కర్‌నగర్ వద్ద ఓ మహిళ బస్సు అనుకొని రోడ్డుకు అడ్డుగా నిలబడి వ్యాన్‌ను ఆపేందుకు యత్నించారు. అయితే ఆమెను తప్పించే క్రమంలో వ్యాన్ అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి చెట్లను ఢీకొని ఆగిపోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన స్థలానికి తల్లిదండ్రులు చేరుకొని తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న ఎంవీఐ రాములు పాఠశాల వ్యాన్‌ను పరిశీలించారు. అధిక లోడ్‌తో వస్తున్నారనే అంశాన్ని గుర్తించి రూ.రెండు వేల జరిమానాను విధించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

దుత్తలూరు: విద్యుత్ మరమ్మతులు చేస్తూ షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన ఘటన కట్టకిందపల్లి సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఘటనలో తెలంగాణలోని ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం పోతేపల్లికి చెందిన నాయని అర్జున్ (30) మృత్యువాత పడ్డారు. వివరాలు.. దుత్తలూరు - కావలి మార్గంలో జాతీయ రహదారి నిర్మాణం జరుగుతోంది. ఇందులో భాగంగా విద్యుత్ మరమ్మతు పనులు చేసేందుకు గానూ స్తంభాలకు ఉన్న జంపర్లను తొలగించారు. పనులు పూర్తికావడంతో తిరిగి కలిపేందుకు గానూ స్తంభాన్ని అర్జున్ ఎక్కారు. ఈ క్ర మంలో విద్యుదాఘాతానికి గురై కిందపడ్డారు. వెంటనే అక్కడ రోడ్డు పనులు చేయించే సిబ్బంది, తోటి కార్మికులు కారులో వింజమూరులోని ఓ ప్రైవేట్ వై ద్యశాలకు తరలించారు. పరీక్షించిన వై ద్యులు అప్పటికే మృతి చెందారని నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. సమాచారం అందడంతో వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: రూ.115
లేయర్ (లైవ్)	: రూ.118
బ్రాయిలర్ చికెన్	: రూ.220
స్కిన్‌లెస్ చికెన్	: రూ.242
లేయర్ చికెన్	: రూ.200

ప్రకటన

SPSR నెల్లూరు జిల్లా పెనుబల్లి మాధవి W/o హరికుమార్‌రెడ్డి డోర్ నెం.16-16-106/102, స్నేహసదన్ అపార్ట్‌మెంట్, పార్థసారథినగర్, నెల్లూరు వారు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియచేయుట ఏమనగా ఈ దిగువ రుపరచిన ఖాళీ స్థలము ప్రకాశం జిల్లా ఒంగోలు కాపురస్తుడు లాయర్‌పేట దుంపా రామకృష్ణారెడ్డి S/o వెంకటసుబ్బారెడ్డి వద్ద నుండి ప్లాటు నెం.45 కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొన్నారు. సదరు ప్లాటు విషయమై ఎవరికైనను ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల ఈ తేది నుండి పది రోజుల లోపల వ్రాతపూర్వకముగా తెలుపవలెనని. Item- SNo 215, 208/AB, 212/B, 216, 214, 216/A లలోని చింతారెడ్డిపాలెం గ్రామంలోని L.P.No.65/2007 DTCP వారి వద్ద అప్రూవ్ కాబడిన సైను దాఖలా గుణలక్ష్మి నగర్ అను పేరు గల లేఅవుట్ ప్లాట్లలో మీరు విక్రయించనది ప్లాట్ నెం.45 - 134 అంకణము బస్సు. హద్దులు : తూర్పు : బుగ్గన శరత్‌చంద్ర గారి స్థలము, ఈ దిశ కొలత: 107-00లు, దక్షిణం : జక్కి వెంకటేశ్వరరెడ్డి గారి స్థలం, ఈ దిశ కొలత: 66-00లు, పడమర: 42, 43, 44 ప్లాట్లు, ఈ దిశ కొలత : 142-00లు, ఉత్తరం : బొంత రోడ్డు, ఈ దిశ కొలత : 89-00లు
అయ్యప్పరెడ్డి, B.L.,
అడ్వకేట్, నెల్లూరు. సెల్: 94403 78264

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
సూళ్ళూరుపేట బ్రాంచ్
ఎంస్‌ఆర్ వీధి, వైఎమ్‌ఆర్‌సి ప్రక్కన, సూళ్ళూరుపేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524121, ఫోన్ నెం. 0861-2320183, ఇమెయిల్: ubin0810720@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

[illegible] "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది.27.10.2023 న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూళ్ళూరుపేట బ్రాంచ్ కి చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది:30.09.2023 నాటికి రూ. 24,04,76,826.90 పై (అక్షరాలా [illegible]) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ [illegible], సూళ్ళూరుపేట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524121.
[illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

ధరావత్తు : రూ.5,70,000/- (అక్షరాలా ఐదు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)

అస్తి నెం 7 : సమాన నిష్పత్తిలో కలిగిన ఉండిన నెల్లూరు జిల్లా, తడ మండలం, ఐండగుండల గ్రామం లోని సర్వే నెం.40/8, 138/2, 192/11, 197/1, 3, 5, 203/12, 203/11 లలోని సుమారు ఎ.4.07 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలము శ్రీ వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, తండ్రి : పరంధామరెడ్డి, [illegible] వారికి చెందినది. [illegible] తేది.17-04-2017 నాటి [illegible] డీడ్ డాక్యుమెంట్ నెం.852/2017 ప్రకారం).

వ్యవసాయేతర భూమి :

వ.నెం.	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం ఎకరా	విస్తీర్ణం ఎకరా	స్వభావం
1	40/8	0-20	0-20	మాగాణి
2	138/2	2-30	2-30	మాగాణి
3	192/11	0-14	0-14	మాగాణి
4	195/2	0-17	0-17	మాగాణి
5	197/1	0-21	0-21	మాగాణి
6	197/3	0-29	0-29	మాగాణి
7	197/5	0-44	0-44	మాగాణి
8	203/12	0-14	0-14	మాగాణి
9	203/11	0-18	0-18	మాగాణి
		మొత్తం విస్తీర్ణం ఎకరాలు	= 4-07 సెంట్లు	

హద్దులు : తూర్పు : వ్యవసాయ భూములు, దక్షిణం : వ్యవసాయ భూములు, పడమర : వ్యవసాయ భూములు, ఉత్తరం : వ్యవసాయ భూములు.

రిజర్వు ధర : రూ.213.5 లక్షలు ([illegible]) ధరావత్తు : రూ.21,35,000/- ([illegible])

అస్తి నెం 8 : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-II, హరనాథపురం, సర్వే నెం. 1221 & 1222, శ్రీ కృష్ణ అవెన్యూ, 2వ లేన్, [illegible] డోర్ నెం.16/111/1133, హరినాథపురం, రెసిడెన్షియల్ ప్లాటు నెం.54 [illegible] 2250 చ.అ.లు విస్తీర్ణం అస్తి వేనాటి పరంధామరెడ్డి గారి పేరున కలదు.

దీనికి హద్దులు : [illegible]

రిజర్వు ధర : రూ.32.5 లక్షలు ([illegible]) ధరావత్తు : రూ.3,25,000/- ([illegible])

వేలం తేది మరియు సమయం : 27-10-2023, ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు, ధరావత్తు సమర్పించుటకు చివరి తేది : 26.10.2023న సా.4.00 గం.ల లోపుగా

1. [illegible] ఇ-మెయిల్ : ibapiop@mstcecommerce.com చేయండి.
2. ధరావత్తు చెల్లింపు / [illegible] ఇ-మెయిల్ : ibapifin@mstcecommerce.com చేయండి.
3. [illegible] https://www.mstcecommerce.com/auctionhome/ ibapi/index.jsp [illegible] "బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ అండ్ రిజిస్ట్రేషన్" ను క్లిక్ చేయండి.
4. [illegible] e-Bkray - IBAPI [illegible] (https://www.ibapi.in)
5. వేలం సంబంధిత సందేహముల కొరకు ఇ-మెయిల్ "sarfaesi@unionbankofindia.com". చీఫ్ మేనేజర్, [illegible], సూళ్ళూరుపేట బ్రాంచ్, [illegible] సెల్ నెం.9654616838, [illegible] ఇ-మెయిల్ : ubin0810720@unionbankofindia.bank కు పంపగలరు.
6. [illegible] www.mstcecommerce.com [illegible] (KYC) [illegible]
7. [illegible]
8. [illegible]
9. [illegible]
10. [illegible] MSTC [illegible] MSTC [illegible]
11. [illegible] https://www.ibapi.in and www.unionbankofindia.co.in [illegible]
12. [illegible]

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

స్థలం : సూళ్ళూరుపేట, తేది : 04.10.2023 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూళ్ళూరుపేట బ్రాంచ్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR
■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629 [T-4656]

REAL ESTATE

HOUSE FOR SALE
■నెల్లూరు ABM కాంపౌండ్‌లో 30 అం॥స్థలంలో 17 అం॥ ఇల్లు & 40 అం॥ ఖాళీ స్థలం (క్లియర్ టైటిల్) మొత్తంగా కాని, విడివిడిగా కాని అమ్మబడును. సంప్రదించండి: 98183 35995. [NA-2558]

PLOT FOR SALE
■శరవేగంగా అభివృద్ధి చెందుతున్న, ధనలక్ష్మీపురం, అల్లీపురం, కనుమూరు, గూడూరు, పొదలకూరు, రాజుపాలెంలో అం॥40వేలు-1లక్ష, ప్లాట్ కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతి.Ph:88856 83888. [NA-22783]

TO-LET
■3BHK Independent 1st Floor House for Rent. Near Mamata Nursing Home, Ramalingapuram. Contact : 93916 63316, 98482 51945. [NA-5932]

■నెల్లూరు మాగుంట సుబ్బరామిరెడ్డి గారిఇంటికి (మాగుంటలేఅవుట్) చేరువలో ORCHID అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్‌లో తూర్పు ఫేసింగ్ 3BHK ఫ్లాట్ కారుపార్కింగ్‌తోబాడుగకుకలదు.90004 49904. [NA-308]

SERVICES

ASTROLOGY
■శ్రీపెద్దమ్మతల్లి జ్యోతిష్యాలయం:గురూజీ దుర్గారాజు. ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, కుటుంబం, జాబ్ ఎటువంటి సమస్యలున్న 9రోజులలో పరిష్కరించబడును. కోవూరు.నెల్లూరు జిల్లా. 95055 58578. [NA-22780]

HEALTHCARE
■శ్రీ దుర్గా హాస్పిటల్ అండ్ బ్రెయిన్ సెంటర్, 13/266, బృందావనం, నెల్లూరు. మా హాస్పిటల్ నందు ప్రభుత్వ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు రియింబర్స్‌మెంట్ (Reimbursement Scheme) సౌకర్యము. 94409 75209. [NA-5943]

GOLD FINANCE
■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్ర : ✆ 945 945 3338 [B-577]

WANTED

■Wanted Faculty for Spoken English. Salary : 10K to 20K. (Work in Nellore). Contact: 75694 78732. [NA-5941]

■Wanted Field Executives (Kurnool, Nellore) For Reputed Collection Agency, Salary: 20,000+ Ince. Ph: 8197432118/ 9019808078 [HA-712]

■మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 72077 76136. [M-1221771]

■విజయ కేర్ హాస్పిటల్, నెల్లూరులో పని చేయుటకు అనుభవం కల్గిన నర్సులు (ANM, GNM, B.Sc Nursing) రిసెప్షనిస్ట్ (లేడీస్/జంట్స్) Qlf: డిగ్రీ, సెక్యూరిటి కావలెను. సంప్ర: 99485 45299. [NA-11549]

■శుభలక్ష్మీ పసుపు సంస్థకు డ్రైవర్-1, సేల్స్ ఎగ్జిక్యూటివ్-2 కావలెను. నెల్లూరు టౌన్‌లోని వారు మాత్రమే సంప్రదించండి. V. ప్రభాకర్. సెల్: 92478 88909. [N-1231822]

■నెల్లూరు, బుజబుజ నెల్లూరు పరిసర ప్రాంతాలలో ప్రముఖ కంపెనీలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి : 99484 25418. [N-1231823]

■రిచ్ స్టైల్ జెంట్స్ & కిడ్స్ రెడిమేడ్ షాపులో పని చేయుటకు సేల్స్ బాయ్స్/సేల్స్ గర్ల్స్ కావలెను. మంచి జీతం. కో-ఆపరేటివ్ బ్యాంక్ కాంప్లెక్స్, గాంధీబొమ్మవద్ద,నెల్లూరు.సంప్ర:98488 63180. [NA-316]

■TATA AIA గ్రూప్ నందు పని చేయుటకు ఉద్యోగ-ఉపాధి అవకాశములుకొరకు మండలాల వారీగా (M/F), కావలెను. (పార్ట్ / ఫుల్ టైం). వివరములకు సంప్రదించండి:78429 59334. [NA-5937]

■చంద్రాట్రేడర్స్,RKTపెట్రోల్‌బంక్ ఎదురువైపు సుబేదారుపేట నందు పని చేయుటకు సేల్స్ బాయ్స్,సేల్స్‌గర్ల్స్,హెల్పర్స్‌కావలెను. నెల్లూరు టౌన్‌లోని వారు సంప్ర: 94404 33162. [NA-309]

■SAMSUNG ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్‌లో వర్క్ చేయుటకు మొబైల్ టెక్నీషియన్ అండ్ సిస్టమ్ ఆపరేటర్ కావలెను. గూడూరు. వివరములకు సంప్రదించండి: 9885843357,9052097154. [NA-3901]

■KTM బైక్ షోరూం నందు పని చేయుటకు సర్వీస్ అడ్వైజర్స్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర: HDFC బ్యాంక్ ఎదురుగా వేదాయపాళెం, నెల్లూరు. [NA-1693]

■ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థ నెల్లూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 91333 22108, 95137 20475 [B-976]

■విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206601]

■కన్సల్టెన్సీ కాదు. VIP ఇండ్లలో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 13,000/- - 35000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD Ph: 8919613984 [HA-707]

CONSULTANCY

■బ్యాంక్ జాబ్స్ (క్రెడిట్ కార్డ్ సేల్స్), లోన్స్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్స్, స్వీపర్, ATM సెక్యూరిటీ గార్డ్స్, లేడీ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ జాబ్స్ మా కన్సల్టెన్సీ ద్వారా ఇప్పించబడును. Qlf: 10th to Any Degree. Sal: 12,000 to 18,000. Contact : A to Z Placements. Ph : 74163 01858. [NA-5942]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.